వేసవిలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

సబితా ఇంద్రారెడ్డి

బడంగ్ పేట్, ఏప్రిల్ 30: వేసవిలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ఎండ తీవ్రత బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. వీలైనంతవరకు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిదన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు వేసవికాలం పోయేంతవరకు జాగ్రత్తగా ఉండాలన్నారు. బయటికి వెళ్తే తప్పనిసరిగా గొడుగు పెట్టుకోవాలన్నారు. ఎండ తీవ్రతను తట్టుకునే దుస్తులు మాత్రమే వేసుకోవాలని ఆమె సూచించారు. వీలైనంతవరకు పనులన్నింటినీ ఉదయమే చేసుకోవాలన్నారు. అవసరమైతే తప్ప ఎవరు ఎండలకు బయటికి వెళ్లకుండా ఉండడం మంచిదన్నారు. డీ ఐడ్రేషియన్ కాకుండా చూసుకోవాలన్నారు. వడదెబ్బ లాంటి సమస్యలు వస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. సొంత వైద్యం ఎవరు చేసుకోకూడదన్నారు. వేసవికాలం ముగిసే అంతవరకు ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

చిరు వ్యాపారులకు అండగా ఉంటాం

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, ఏప్రిల్ 30 : పోలీస్ స్టేషన్ సమీపంలో డబ్బాలలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్నవారికి అండగా నిలుస్తామని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. చిరువ్యాపారుల డబ్బాలు తొలగించాలని జీహెచ్ఎంసీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్యే అక్కడ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు పైన డబ్బాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న వారికి గతంలో ప్రభుత్వం జీహెచ్ఎంసీ నుండి లైసెన్స్ మంజూరు చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ డబ్బాలను తొలగిస్తామని నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. ఎవరు ఎలాంటి భయాందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఒక్క డబ్బా కూడా తొలగించకుండా చూస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ చిన్న చిన్న వ్యాపారాలతోనే బాధితులు వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని, వారికి ఉపాధిని దూరం చేస్తే ఆయా కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం నోటీసులు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతల రవికుమార్, మధు గౌడ్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తా

మన్సూరాబాద్, ఏప్రిల్ 30: మన్సూరాబాద్ డివిజన్ పరిధి జడ్జెస్ కాలనీలో నూతనంగా నిర్మించిన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కాలనీవాసులు ఐక్యతతో ముందుకు వచ్చి ఆలయాన్ని నిర్మించుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. కాలనీలో నిర్మిస్తున్న ఆలయాల వలన ఆధ్యాత్మికమైన వాతావరణం నెలకొని మానసిక ప్రశాంతత నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్, కాలనీ అధ్యక్షుడు అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్సీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాగార్జున విద్యార్థులు

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి, అధ్యాపకులు సిబ్బంది

వనస్థలిపురం, ఏప్రిల్ 30 : బుధవారం వెలువడిన ఎస్ఎస్సి ఫలితాల్లో నాగార్జున విద్యాసంస్థలలో చదివే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇద్దరు విద్యార్థులు 587 మార్కులు సాధించగా, 13 మంది విద్యార్థులు 580 కి పైగా మార్కులు సాధించారు. 198 మంది విద్యార్థులు 90% మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి అవినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విషయ పరిజ్ఞానంతో విద్యాబోధన చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులంతా భవిష్యత్తులో బాగా చదివి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఫ్యాషన్ డిజైనింగ్ రంగాన్ని కెరియర్‌గా ఎంచుకోవాలి



చెక్కును ప్రారంభిస్తున్న సినీ నటి అశ్వినిశ్రీ, సంస్థ నిర్వాహకులు

ఎల్బీనగర్, ఏప్రిల్ 30 : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్, డిజైనింగ్ దిల్‌సుఖ్‌నగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలైన డిప్లొమా, డిగ్రీ, ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్స్, పీజీ డిప్లమో కోర్సులలో చేరేందుకు విద్యార్థులు తమ కెరీర్‌ను ఎంచుకోవాలని ప్రముఖ సినీ నటి, బిగ్బాస్ ఫేమ్ అశ్విని శ్రీ సూచించారు. దిల్ సుఖ్‌నగర్‌లోని ఎన్ఐఎఫ్‌డీ ఆధ్వర్యంలో బుధవారం '2025-26' విద్యా సంవత్సరానికి స్కాలర్షిప్ పరీక్ష -1 నిర్వహించడానికి తేదీలను, సంబంధిత ఆర్థిక సహాయ చెక్కును సినీనటి అశ్విని శ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఫ్యాషన్ రంగంలో రోజురోజుకు పలు మార్పులు రావడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఫ్యాషన్, బోటిక్స్ యొక్క ప్రాధాన్యత పెరుగుతోందని తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మార్పుల కారణంగా యువత, మహిళలు ఫ్యాషన్ వైపు ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు. యాజమాన్యం మధ్యతరగతి విద్యార్థులను, మహిళలను ఫ్యాషన్ డిజైనర్‌గా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అందిస్తున్న అవకాశాన్ని అర్హులందరూ వినియోగించుకొని, ఉన్నత మైన శిఖరాలను అధిరోహించాలని నిఫ్ట్ డైరెక్టర్ కన్నెబోయిన రాములు యాదవ్ సూచించారు. ఈ కోర్సుల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తూ ఉద్యోగ కల్పన చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కోర్సులకు స్కాలర్షిప్ పరీక్ష మే 25న నిర్వహిస్తున్నారని, మే 24 వరకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని,వివరాలకు www. nifdindia.in, సెల్:9030610033, 9030 610055 సంప్రదించాలని కోరారు.

పది ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ పాఠశాల కుసుమాలు

డి. భువనేశ్వరి (ఫైల్) | కే వంశీ (ఫైల్) | కే మాధురి (ఫైల్) | బిలాల్ (ఫైల్)

చంపాపేట, ఏప్రిల్ 30: పదవ తరగతి ఫలితాల్లో ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో భాగంగా, చంపాపేట, కర్మన్ ఘాట్ లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. కర్మన్ ఘాట్‌లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 10వ తరగతి చదివిన 128 మంది విద్యార్థులకు గాను, 113 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో డి.భువనేశ్వరి 600 మార్కులకు గాను, 552, కే. వంశీ 544, కే. మాధురి 541 ఉత్తమ మార్కులు సాధించారు. ఇదేవిధంగా చంపాపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివిన 136 మంది పదో తరగతి విద్యార్థులకు గాను, 109 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బిలాల్ 555, బి. నందిని 551, దక్షయిని 533 ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని కర్మాన్ ఘాట్ హై స్కూల్ హెడ్మాస్టర్ పద్మ, చంపాపేట్ హై స్కూల్ హెడ్మాస్టర్ విజయ వివరాలు వెల్లడించారు.

మామిడిపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో..

జానీ ర్ మహా వీన్ (567) | కుసుమలత (540)

బడంగ్ పేట్, ఏప్రిల్ 30: మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మామిడిపల్లి జెడ్పీహెచ్ఎస్ కు చెందిన జూనీర్ మహావీన్‌కు 567 మార్కులు, జిల్లెలగూడకు చెందిన కుసుమలతకు 540 మార్కులు బాలాపూర్ మండలం టాపర్‌గా నిలిచారు. మహేశ్వరం మండలంలోని కోళ్ల పడకల్ జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌కు చెందిన షాహిన్‌కు 528, తుక్కుగూడ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన జి.లహరి 522 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాలలో సి. లిసిక కు 530, ఉమా శంకర్ 527, జానీ 520, భవన 519, నందిని 515, శరణ్య 514, అనిల్ గౌడ్ 513 ఉత్తమ ఫలితాలు సాధించారు. బాలాపూర్ మండలంలో 612 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా 447 ఉత్తీర్ణులయ్యారు. 73% ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ కృష్ణయ్య తెలిపారు. మహేశ్వరం మండలంలో తెలుగు మీడియంలో 227 మంది పరీక్షలు రాయగా 130 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లీష్ మీడియంలో 350 మంది పరీక్షలు రాయగా 261 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కోళ్ల పడకలకు చెందిన షాహిన్ మండల టాపర్‌గా నిలిచారని ఎంఈఓ కసనా నాయక్ తెలిపారు.

జి.ధరణి- 395 | రవి కిరణ్ - 528

హయత్ నగర్‌లో..

హయత్ నగర్ : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో హయత్‌నగర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు బుధవారం ప్రధానోపాధ్యాయురాలు పి.ఇందిర ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలోని తెలుగు మీడియం 37 మంది విద్యార్థులు, ఇంగ్లీష్ మీడియం 116 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 105 మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. తెలుగు మీడియంలో జి.ధరణి- 395 మార్కులు, దీక్షిత - 379 మార్కులు, క్రాంతి - 378 మార్కులు సాధించారని తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో రవి కిరణ్ - 528 మార్కులు, శివ చరణ్ - 527 మార్కులు, ఓంకార్ - 510 మార్కులు పొంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో 68.62 శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని అభినందించారు

పట్టుదలతో దేనినైనా సాధించవచ్చు

మలక్ పేట, ఏప్రిల్ 30: పట్టుదలతో దేనినైనా సాధించవచ్చునని బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థులను బుధవారం ఆయన దిల్ సుఖ్ నగర్లోని పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బ్రిలియంట్ విద్యా సంస్థల నుంచి 1607 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో పాల్గొనగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. 587,582,580 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారని, 680 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారని, 850 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా, 77 మంది విద్యార్థులు 500 మార్కుల లోపు ఫలితాలు సాధించారని ఆయన తెలిపారు. బ్రిలియంట్ విద్యాసంస్థల్లో అందిస్తున్న ప్రణాళిక బద్ధమైన బోధనకు ఈ ఫలితాలు నిదర్శనంగా నిలిచాయని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య ఉత్తమ ఫలితాలను ఇస్తుందని, కసి, కృషి, పట్టుదల మూడు తోడైతే సాధించనిదంటూ ఏదీ లేదన్నారు. ఈ ఫలితాల వెనుక ఉపాధ్యాయుల ప్రణాళిక బద్ధమైన బోధనతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఎంతో ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దిల్ సుఖ్ నగర్ బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్ మధుర వేణి, డైరెక్టర్లు గౌరీ, ప్రసాద్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రతిభ



భవ్య లత(555) | ఎస్కే హస్లా పున్నీసా (555) | ఎస్. చైతన్య (531)

మన్సూరాబాద్, ఏప్రిల్ 30: ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో నాగోల్ డివిజన్ పరిధి రాజీవ్ గాంధీ నగర్ ప్రభుత్వ పాఠశాల కు చెందిన 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 65 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 14 మంది ఫెయిలయ్యారు. 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత తెలిపారు. పాఠశాలకు చెందిన బి. భవ్యలత అత్యధికంగా 555 మార్కులు సాధించింది.

జిల్లా పరిషత్ హై స్కూల్ మన్సూరాబాద్‌లో..

జిల్లా పరిషత్ హై స్కూల్ మన్సూరాబాద్ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.. ఇందులో 35 మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన ఎస్.కె హస్లా పున్నీసా 555 మార్కులు సాధించింది. ఇంగ్లీష్, తెలుగు మీడియంలో కలిపి 88% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి తెలిపారు.

నాగోల్ ప్రభుత్వ పాఠశాలలో..

నాగోల్ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో మొత్తం 150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 140 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పాఠశాలకు చెందిన ఎస్. చైతన్య అత్యధికంగా 531 మార్కులు సాధించింది. ఇంగ్లీష్, తెలుగు మీడియంలో కలిపి 89% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి తెలిపారు.

ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

ఇంద్రప్రస్థ కాలనీలో ఓపెన్ జిమ్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్

వనస్థలిపురం, ఏప్రిల్ 30 : ఆరోగ్యంగా ఉండటానికి ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగపడతాయని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. ఇంద్రప్రస్థ కాలనీ ఫేస్- 1లో ఇటీవల మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసిన ఓపెన్ జిమ్ పనులను ఆమె బుధవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయడం వల్ల ప్రతినిత్యం ఉదయం, సాయంకాలం వేళలో యువకులు, వృద్ధులు ప్రజలకు ఉపయోగపడతాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉద్యానవనాన్ని పరిశీలించారు. డివిజన్లో కోట్లాది రూపాయలు మంజూరు చేయించి పనులను ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు. డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు వేదరే యోగేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, నాగ భూషణం, రామ్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పది'లో గురుకుల పాఠశాలల్లో 98.5% ఉత్తీర్ణత

మన్సూరాబాద్, ఏప్రిల్ 30: వనస్థలిపురం పనామా చౌరస్తా లోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. మొత్తం 65 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 64 మంది ఉత్తీర్ణులయ్యారు.. ఒక్కరు ఫెయిలయ్యారు.

దీక్ష ఫలితాలు 98.5% ఉత్తీర్ణత సాధించినట్లు గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి తెలిపారు. కె.కావ్య 540 మార్కులు, విక్టోరియా 539 మార్కులు, ఏ. పల్లవి 535 మార్కులు, నుజాహత్ బేగం 509 మార్కులు, షేక్ నజియా 508 మార్కులు, ఎస్. విన్నీ 501 మార్కులు సాధించారు.

'మహాత్మా జ్యోతిరావు పూలే'లో 97.35% ఉత్తీర్ణత

మన్సూరాబాద్ డివిజన్ సహారా స్టేట్స్ కాలనీ సమీపంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాలు 97.35% ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి పరీక్షలకు 228 మంది హాజరుకాగా 221 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏడు గురు విద్యార్థులు ఫెయిల్ అయినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. పాఠశాలకు చెందిన కీర్తన 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు.

పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

హయత్ నగర్ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న యాదయ్య, తదితరులు

హయత్ నగర్, ఏప్రిల్ 30 : హయత్ నగర్ మండల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 71, 162లోని ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ బుధవారం సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ఆధ్వర్యంలో హయత్ నగర్ మండల తహసీల్దార్ జానకికి వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మార్చి 23న కలెక్టర్‌కి లేఖ ఇచ్చామని, దాని ప్రతి హయత్ నగర్ తహసీల్దార్‌కు అందజేశామని తెలిపారు. సర్వేనెంబర్ 71, 162 లోని ప్రభుత్వ భూమిని ఇల్లు లేని పేదలకు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ఆయా భూములను అక్రమంగా ఆక్రమించారని, అసలైన పేదలకు ఇవ్వలేదన్నారు. 2023, జూన్ 7న 1200 మంది పైగా పేదలు అప్పటి తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకున్నారని, ఇ భూమిని ఇల్లు లేని పేదలకు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. నేడు పేదలు గ్రామాలను వదిలిపెట్టి పని దొరుకుతుందని హైదరాబాద్‌కు వచ్చి వారి చేసిన కష్టం ఇంటి అద్దెలు చెల్లించలేక పస్తులతో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరు పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి వారిని ఆదుకోవాలన్నారు. పేదలు ఇళ్ల స్థలం కోసం సర్వే నెంబర్ 71 పైకి వెళుతున్న క్రమంలో కొంతమంది పై అక్రమ కేసు బనాయించారని, వాటిని ఎత్తివేయాలని కోరారు. అర్హులైన ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూములను తక్షణమే ఇల్లు లేని వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that Mr. Mahesh Swamy S/o. Mr. Shiv Raj Swami is proposing to mortgage the below mentioned property in favor of my client RBL Bank., having one of its office at Ameerpet, Hyderabad, in order to avail a loan facility. That the said mortgager represented that one of the original link document No.10267/2004 is not available as the previous owners have misplaced the same. He further represented that the whereabouts of the said original document is not known. If anybody has any claim, right, title, interest or objections whatsoever in respect of the said property may contact the undersigned in the below mentioned address with all relevant documents within 5 days from the date of publication of this notice. In case, no objections are received my client will proceed further and accept the mortgage. The claims thereafter if any shall not be entertained.

Schedule of Property

All that the Plot No.286/3, admeasuring 100.0 Sq.yards or 83.61 Sq.meters in Survey No.234/4 (New) Old Survey no.234/7, situated at Jalpally Village, Saroornagar Mandal, under Jalpally Grampanchayat, Ranga Reddy District and bounded by: North: Plot No.286/3/A, South: Plot No.286/2, East: Plot No.286/5, West: 15' Wide Road.

K. RAJA GOPAL REDDY
& Associate Advocates
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park, Hyderaguda, Hyderabad-29,
040-23210728, 9866313940.